క్లుప్తంగా

జెడ్పీ చైర్‌పర్సన్ పూజలు



ఆలయంలో పూజలు చేస్తున్న దావ వసంత

జగిత్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని లోకమాత ఆలయంలో జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం తరఫున నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. లోకమాత పోచమ్మ తల్లి వార్షికోత్సవంలో భక్తులు సమర్పించిన ఒడి బియ్యాన్ని భక్తులకు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి, గిరి నాగభూషణం, ఆలయ కమిటీ అధ్యక్షుడు గాజుల రాజేందర్, సభ్యులు రాజగోపాలాచారి, వడ్లూరి హరి, రేపల్లె హరికృష్ణ, ఆలయ పూజారి అంగడిమఠం చరణ్, తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్‌కిట్లు పంపిణీ



కిట్లు అందజేస్తున్న డీఎల్పీవో శ్రీనివాస్

రాయికల్ : మండలంలోని కిష్టంపేటలో ఆదివారం యువకులకు కేసీఆర్ స్పోర్ట్స్‌కిట్లను పంపిణీ చేశారు. అనంతరం యువకులతో కలిసి గ్రామంలో స్పెషల్ శానిటేషన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డీఎల్పీవో శ్రీనివాస్, సర్పంచ్ జాన స్వరూప, ఎంపీటీసీ జాన సారిక, ఉప సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న భోగ శ్రావణి

జగిత్యాలటౌన్: బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి ఆధ్వర్యంలో రాయికల్ మండలం రాజ్‌నగర్ తండాకు చెందిన పలువురు ఆదివారం పార్టీలో చేరారు. జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రావణి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీ అమలు చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులపై యువత పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు వీరబత్తిని అనిల్‌కుమార్, సారంగాపూర్ మండల కోశాధికారి ప్రమోద్, మహిళామోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి పుష్ప పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న మండలి సభ్యులు

కోరుట్ల: పట్టణంలోని గణేశ్ నవ దుర్గా మండలి ఆధ్వర్యంలో ఆదివారం దుర్గా శరన్నవరాత్రుల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండలి సభ్యులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా దుర్గా శరన్నవరాత్రోత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో గణేశ్ నవదుర్గా మండలి గౌరవాధ్యక్షుడు కట్ట నారాయణ, అధ్యక్షుడు కటుకం గణేశ్, ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

నిరసన

గొల్లపల్లి: తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ మధ్యాహ్న భోజన కార్మికులు ఆదివారం మండలకేంద్రంలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

చెత్త బుట్టల పంపిణీ



చెత్త బుట్టలు పంపిణీ చేస్తున్న సర్పంచ్, ఎంపీఓ

మల్యాల: పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్, ఎంపీవో వాసవి అన్నారు. మండలకేంద్రంలో ఆదివారం గ్రామస్తులకు చెత్త బుట్టలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. తడి, పొడి చెత్తను వేరుచేసి, గ్రామ పంచాయతీ ట్రాక్టర్లలో వేయాలన్నారు.

‘వాష్’ చేయడం లేదు

- ప్రభుత్వ పాఠశాలల్లో అమలుకాని పథకం
- స్వచ్ఛత, పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కరువు
- పట్టించుకోని విద్యాశాఖ అధికారులు



మల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులు (ఫైల్)

మల్లాపూర్: వ్యక్తిగత శుభ్రతను పెంచి విద్యార్థుల ఆరోగ్యానికి భద్రత కల్పించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశపెట్టిన ‘‘వాష్’’ (వాటర్ శానిటేషన్ అండ్ హైజీన్) పథకం అమలుకు నోచుకోవడం లేదు. ప్రభుత్వం సర్కార్ బడుల్లో ‘‘వాష్’’ పథకాన్ని ప్రవేశపెట్టి విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసేముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలనే నిబంధనలు విధించింది. ఇందుకు అవసరమైన సబ్బులను ఆయా పాఠశాలల నిధుల నుంచి కొనుగోలు చేసి విద్యార్థులకు అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయులదేనని ఆదేశాలు జారీచేసింది. చాలా పాఠశాలల్లో ఈ పథకం అమలుకావడం లేదన్న ఆరోపణలున్నాయి.

శుభ్రతపై నిర్లక్ష్యం

సర్కార్ పాఠశాలల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాష్ పథకం కొంతవరకైనా మార్పు తెస్తుందని ఆశించిన ఉన్నతాధికారులకు నిరాశే మిగిలింది. చాలా పాఠశాలల్లో బెంచీలు లేక నేలపైనే కూర్చొని విద్యాభ్యాసం చేస్తున్నారు. మధ్యాహ్న భోజన సమయంలో హడావుడిగా చేతుల శుభ్రతపై పెద్దగా పట్టించుకోరు. మండలంలో మొత్తం 42 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. వీటిలో ఇంతవరకు ఏ పాఠశాలలోనూ వాష్ పథకం సరిగా అమలుకు నోచుకోలేదు. మండలంలో మొత్తం ప్రభుత్వ పాఠశాలల వివరాలిలా ఉన్నాయి. జెడ్పీ ఉన్నత పాఠశాలలు-12, కస్తూర్బా విద్యాలయం-1, ఆదర్శపాఠశాల-1తో మొత్తం 14, ప్రాథమికోన్నత పాఠశాలలు-6, ప్రాథమిక పాఠశాలలు-22 (ఉర్దూ మీడియం-1)తో మొత్తం 42 పాఠశాలలున్నాయి. 1-5 ప్రాథమిక పాఠశాలల్లో 1819 మంది, 1-8 ప్రాథమికోన్నత పాఠశాలల్లో 577మంది, 6-10 ఉన్నత పాఠశాలల్లో 2187 మందితో మొత్తం 4,583 మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రభుత్వం సర్కార్ పాఠశాలల బలోపేతానికి చర్యలు చేపట్టి విద్యావ్యవస్థ పథకాల అమలుకు సమూలమార్పులు తీసుకురావాలని విద్యావేత్తలు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఉపాధ్యాయులదే బాధ్యత

ఉపాధ్యాయులకు ప్రతినెలా నిర్వహిస్తున్న స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల్లో సూచనలు, సలహాలు ఇచ్చి వాష్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని విద్యాశాఖ ఉన్నతాధికారులు సూచిస్తున్నారు. విద్యార్థులకు దీనిపై పూర్తిగా అవగాహన కల్పించి వారు అనారోగ్యం బారినపడకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది. మధ్యాహ్న భోజనం చేసేముందు చేతులు, పేట్లను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని సూచించాలి. భోజన సమయంలో సబ్బులను ఏర్పాటు చేయడానికి, ఇతర ఖర్చులకు రాజీవ్ విద్యామిషన్ నుంచి ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో వందమందికి పైగా విద్యార్థులుంటే రూ.30వేలు, వందలోపు విద్యార్థులుంటే రూ.15వేలను ప్రభుత్వం ఏడాదికి సమకూర్చుతుంది.

అమలుపై దృష్టిసారిస్తాం



ప్రభుత్వ పాఠశాలల్లో వాష్ పథకం అమలయ్యేలా చర్యలు తీసుకుంటాం. త్వరలోనే సమావేశం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు వాష్ పథకం పకడ్బందీగా అమలయ్యేలా ఆదేశాలు జారీచేస్తాం. ఈ పథకాన్ని సక్రమంగా అమలు చేయని పాఠశాలలపై చర్యలు తీసుకుంటాం.

– భీమయ్య, ఎంఈవో, మల్లాపూర్

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

మెట్‌పల్లిరూరల్: ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్యసేవలందించేందుకు గ్రామాల్లో హెల్త్ సబ్ సెంటర్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీపీ మారు సాయిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వెల్లుల, జగ్గసాగర్, వేంపేట, మేడిపల్లి గ్రామాల్లో సబ్ సెంటర్ల నిర్మాణాల కోసం ఏర్పాటు చేసిన శిలఫలకాలను ప్రజాప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి అంజిత్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పూర్వ విద్యార్థుల గ్రూప్ ఫొటో

కోరుట్ల రూరల్ : పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1990-91 సంవత్సరంలో చదివిన పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని మండలంలోని వెంకటాపూర్ వేంకటేశ్వర ఆలయ గుట్ట వద్ద నిర్వహించారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అప్పటి గురువులు భూపతి, హమీద్, లక్ష్మీపతి, శంకర్, గంగాధర్, సుధాకర్, ముస్తాక్ ఘనంగా సన్మానించారు. పేద విద్యార్థులకు ఆర్థికసాయం అందించాలని నిర్ణయించారు. సురేశ్, రాజు, సురేందర్, మహేశ్, ప్రభాకర్, శ్రీనివాస్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

మారథాన్‌లో పాల్గొన్న మండల విద్యార్థులు



వెల్గటూర్: కరీంనగర్‌లో ఆదివారం నిర్వహించిన మారథాన్‌లో మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కేబుల్ బ్రిడ్జి వద్ద నిర్వహించిన 10కె, 5కే, 3కే విభాగాల్లో నిర్వహించిన రన్నింగ్ పోటీల్లో పాల్గొని పతకాలు సాధించినట్లు పాఠశాల పీడీ బూట్ల రాజమల్లయ్య తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులు, ఉపాధ్యాయులను ఎంఈవో బత్తుల భూమయ్య, హెచ్ఎం చిప్ప నందయ్య, కరీంనగర్ ఆఫ్ మారథాన్ నిర్వాహకులు పసుల మహేశ్ ప్రకాష్ హొల్లా, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి లక్ష్మణ్ నాయక్ తదితరులు అభినందించారు.

సంక్షిప్త వార్తలు

✦యువతను ఉపాధి రంగాల్లో ప్రోత్సహిస్తాం

కథలాపూర్: యువతకు ఉపాధిరంగాల్లో శిక్షణనిచ్చి ప్రోత్సహిస్తామని ప్రతిమ ఫౌండేషన్ ప్రతినిధి, బీజేపీ నేత చెన్నమనేని వికాస్‌రావు అన్నారు. మండలంలోని పోసానిపేటలో ప్రతిమ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. పోసానిపేటలోని ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ నిర్మాణం, ఓపెన్ జిమ్, వైకుంఠ రథం సమకూర్చాలని గ్రామస్తులు కోరగా సానుకూలంగా స్పందించారు. మాజీసర్పంచ్ పురుషోత్తం, రవి బీజేపీలో చేరగా వారికి కండువా కప్పారు. ప్రతిమ ఆస్పత్రి ప్రముఖ వైద్యురాలు చెన్నమనేని దీప, సర్పంచ్ ఎంజీ రెడ్డి, ఉపసర్పంచ్ అశోక్, బీజేపీ మండలాధ్యక్షుడు సత్యనారాయణ, నాయకులు ప్రవీణ్‌గౌడ్, శ్రీనివాస్, అంజయ్య, నాయక్, ప్రతాప్, అనిల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

✦ఆర్థికసాయం అందజేత

ధర్మపురి : ధర్మపురికి చెందిన ఓరుగంటి చిన్న లచ్చయ్య (జూనియర్ అలీ) హైదరాబాద్‌లో చిన్న సినిమాల్లో డ్యాన్సర్‌గా పని చేస్తున్నాడు. అలీ ఇటీవల అనారోగ్యానికి గురికాగా ఆపరేషన్‌కు రూ.2 లక్షల ఖర్చవుతాయని వైద్యులు తెలిపారు. పట్టణానికి చెందిన కొంతమంది దాతలు తమవంతు సాయం అందించారు. వై స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 10 వేలు, శ్రీవాణి విద్యాలయానికి చెందిన 2006-07 ఎస్సెస్సీ మిత్ర బృందం రూ.5వేలు, వడ్లూరి అనిల్ రూ.3 వేలు అందించగా ఆదివారం పట్టణానికి చెందిన హిందూసేన యూత్ ఆధ్వర్యంలో రూ.6 వేలు ఆర్థికసాయంగా అందజేశారు. దాతలు ఆర్థికసాయం అందించాలని దళిత సంఘాల నాయకుడు దూడ మహిపాల్ కోరాడు.

✦బీజేపీ నాయకుల సంబరాలు

మెట్‌పల్లి: కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డును ప్రకటించడంపై పట్టణంలో ఆదివారం బీజేపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పసుపు చల్లుకుంటూ హర్షం వ్యక్తం చేశారు. నాయకులు చెట్లపల్లి సుఖేందర్, సాంబారి ప్రభాకర్, దొనికెల నవీన్, గంప శ్రీనివాస్ తదితరులున్నారు.

✦నాటుసారా స్థావరాలపై పోలీసుల దాడి

కథలాపూర్: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం పోలీసులు నాటుసారా స్థావరాలపై దాడులు చేశారు. పెగ్గెర్లలో ఓ వ్యక్తి నుంచి మూడు లీటర్ల సారా పట్టుబడటంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు.

✦కార్యవర్గం ఎన్నిక

కోరుట్ల: పట్టణంలో పటేల్స్ యూత్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పుప్పాల నాగరాజు, ఉపాధ్యక్షుడిగా పూదరి మహేశ్, ప్రధాన కార్యదర్శిగా జాపరామ్ నివాస్, కోశాధికారిగా శ్రీరాముల అక్షయ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

✦రోడ్లపైనే మద్యం బాటిళ్లు

బుగ్గారం: మండలకేంద్రంలోని ప్రధాన రోడ్డుపైనే మందుబాబులు ఆదివారం మద్యం బాటిళ్లను పడేశారు. సెంట్రల్ లైటింగ్ డివైడర్‌పైనే తాగిన మద్యం బాటిళ్ల పడేయడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రిపూట రోడ్లపైనే మద్యం బాటిళ్లు పగులగొడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

సమస్యలు పరిష్కరించాలి



సమ్మె చేస్తున్న ఆశావర్కర్లు

మల్లాపూర్ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆదివారం ఆశావర్కర్లు నిరసన తెలిపారు. రహదారిపై వంటవార్పు నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవం లేదన్నారు. రూ.18వేలు వేతనం తోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. మండల ఆశావర్కర్లు లయ, శిరీష, సరిత, భూదేవి, ప్రేమలత, లావణ్య, స్వప్న, రమ, వసంత, లత, శాంత, మమత, రాజేశ్వరి, మనమ్మ, శారద, నవ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

జగిత్యాల: పట్టణంలోని పదో వార్డు లింగంపేట గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు కోశోర్ ఆధ్వర్యంలో ఆదివారం 50 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు ఆనందరావు, దూమాల రాజ్‌కుమార్, దామోదర్, ఉదయ్ తదితరులున్నారు.

మెట్‌పల్లి ఎస్సైగా చిరంజీవి

మెట్‌పల్లి: మెట్‌పల్లి ఎస్సైగా చిరంజీవి ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్సైగా ఉన్న శ్యామ్ రాజ్‌ను మేడిపల్లికి బదిలీ చేసి అక్కడ పనిచేస్తున్న చిరంజీవిని మెట్‌పల్లికి బదిలీ చేస్తూ ఎస్పీ భాస్కర్ ఉత్తర్వులు జారీచేశారు.

పారిశుధ్య పనుల పరిశీలన



కథలాపూర్: మండలంలోని అంబారిపేట, కలిగోట, తుర్తి గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య పనులను ఎంపీడీవో జనార్దన్ ఆదివారం పరిశీలించారు. ఆయావాడల్లో తిరిగి మురుగుకాలువలను శుభ్రం చేయించాలని కార్యదర్శులకు సూచించారు. రోడ్ల పక్కన మురుగునీరు నిల్వ ఉంటే ఆయిల్‌బాల్ వేయించారు. ఆయన వెంట కార్యదర్శులు రాజశేఖర్, మహేశ్ ఉన్నారు.

సన్మానం



రాయికల్: మండలంలోని తాట్లావాయి గ్రామానికి చెందిన గుగ్గిళ్ల శ్రీకాంత్, మద్దికుంట వంశీ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికకాగా ఆదివారం గ్రామ పంచాయతీ భవనంలో బీజేపీ నాయకులు, పంచాయతీ పాలకమండలి సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాగి సాగరిక, ఉపసర్పంచ్ ఆకుల మల్లేశం, బీజేపీ నాయకులు బొశెట్టి గంగారెడ్డి, ఆకుల శేఖర్, నుతికట్ల నరేశ్, నాగెల్లి భుమేశ్, తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్: మండలంలోని రేగుంటలో ఆల్ యూత్ అసోసియేషన్, స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఫైర్ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన మోతే రాజేందర్‌ను తెలంగాణ జాగృతి యూత్ జిల్లా అధ్యక్షుడు, ఆల్ యూత్ అసోసియేషన్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు గనవేణి మల్లేశ్ సన్మానించారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లోకి



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

మల్యాల: సీఎం కేసీఆర్ పాలనలో సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. మండలంలోని తక్కళ్లపల్లికి చెందిన వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవిశంకర్ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవిశంకర్ మాట్లాడుతూ.. నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని గతంలో ఎవరు నియోజకవర్గ అభివృద్ధి గురించి పట్టించుకోలేదన్నారు. రానున్న ఎన్నికల్లో తనను మరోసారి ఆశీర్వదించాలన్నారు.

ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం



వేంపల్లిలో హెల్త్ సబ్‌సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ప్రజాప్రతినిధులు

మల్లాపూర్ : ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ కాటిపెల్లి సరోజన, జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంతో పాటు వేంపల్లి, సాతారం, సిరిపూర్ గ్రామాల్లో నేషనల్ హెల్త్ మిషన్ నిధులు రూ.20 లక్షలతో నిర్మించనున్న హెల్త్ సబ్ సెంటర్ల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గౌరు నాగేష్, రైతుబంధు కమిటీ జిల్లా సభ్యుడు దేవ మల్లయ్య, మండల అధ్యక్షుడు కొమ్ముల జీవన్‌రెడ్డి, పీహెచ్‌సీ మెడికల్ అధికారి వాహిని, సర్పంచులు భూక్య గోవింద్‌నాయక్, సుమలత, బిట్ల సరోజన, ఎంపీటీసీలు రాంరెడ్డి, రాజేశ్, గుగ్లావత్ భూమి, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట శ్రీనివాస్, నాయకులు ఆదిరెడ్డి, బిట్ల నరేశ్, రాజేశ్, రంగు రామాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి



బ్లీచింగ్ పౌడర్ చల్లిపిస్తున్న ఇన్‌చార్జి ఎంపీడీవో

కోరుట్ల రూరల్: మండలంలోని కల్లూర్ గ్రామంలో ఆదివారం ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో రహదారుల తోపాటు డ్రైనేజీలను శుభ్రం చేశారు. మురుగునీరు నిల్వఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లారు. సీఈఓ, డీపీవో ఆదేశాల మేరకు పారిశుధ్య పనులను చేపట్టినట్లు సర్పంచ్ అంజయ్య తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాస్ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో కారోబార్ ప్రమోద్, సిబ్బంది పాల్గొన్నారు,

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

ధర్మపురి : పట్టణంలోని నంది కూడలి వద్ద ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .. నిజామాబాద్ జిల్లాలో రైతులకు పసుపు బోర్డును ఏర్పాటు చేయడంతోపాటు ములుగు జిల్లాకు సమ్మక్క సారక్క యునివర్సిటీగా ప్రకటించారని హర్షం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల, పట్టణశాఖ అధ్యక్షుడు సంగెపు గంగారాం, బెజ్జారపు లవణ్‌కుమార్, అసెంబ్లీ కో-కన్వీనర్ లక్ష్మణ్, నాయకులు ఆకుల శ్రీనివాస్, వైకుంఠం తదితరులున్నారు.

వెల్గటూర్: బీజేపీ కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి బుద్దె పోచయ్య అధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రధాని మోదీ చిత్రపటానికి ఆదివారం క్షీరాభిషేకం చేశారు. దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్‌రెడ్డి పాల్గొని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బాల్‌రెడ్డి మాట్లాడుతూ నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటుచేస్తామని ప్రధాని ప్రకటన పట్ల రాష్ట్ర వ్యాప్తంగా రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. మండల ప్రధాన కార్యదర్శి రాయిల్ల రాజు, నాయకులు జగన్మోహన్ రాజు, సర్వు శ్రీనివాస్, నాగుల వెంకటేశ్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి కార్యదర్శులతో ఇబ్బంది



పెగడపల్లి గ్రామ పంచాయతీ భవనం

పెగడపల్లి: మండలంలోని రెండు గ్రామాల్లో పూర్తిస్థాయి పంచాయతీ కార్యదర్శులు లేక పాలన కుంటుపడుతుందని ప్రజలు వాపోతున్నారు. ల్యాగలమర్రి కార్యదర్శి శంకరయ్య పదిరోజుల క్రితం సెలవుపై వెళ్లగా పెగడపల్లిలో పనిచేస్తున్న కార్యదర్శి ప్రవీణ్ ఓ అధికారి ఒత్తిడితో సెలవులో వెళ్లినట్టు తెలుస్తోంది. ఈ రెండు గ్రామాల్లో తాత్కాలికంగా పక్క గ్రామాల కార్యదర్శులకు అదనపు బాధ్యతలు అప్పగించినా ప్రజలకు వారి సేవలు సక్రమంగా అందడం లేదని తెలుపుతున్నారు. ఓ వివాదాస్పద స్థలంలో ఇంటి నిర్మాణానికి అనుమతి ఇచ్చేందుకు నిరాకరించిన పెగడపల్లి కార్యదర్శి పైస్థాయి అధికారి ఒత్తిడితో నెలరోజులు పాటు సెలవుపై వెళ్లినట్టు సమాచారం. రెండ్రోజుల క్రితం ఎల్లాపూర్ కార్యదర్శికి పెగడపల్లికి, రామభద్రునిపల్లి కార్యదర్శికి ల్యాగలమర్రికి అదనపు బాధ్యతలు అప్పగించారు. పక్క గ్రామాల కార్యదర్శులకు అదనపు బాధ్యతలు అప్పగించడంతో పూర్తిస్థాయిలో విధులు నిర్వర్తించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. వివిధ ధ్రువీకరణ పత్రాల జారీలో జరుగుతున్న జాప్యంతో ఇబ్బంది పడుతున్నామని వాపోతున్నారు. వెంటనే అధికారులు పెగడపల్లి, ల్యాగలమర్రి గ్రామ పంచాయతీల్లో రెగ్యులర్ కార్యదర్శులను నియమించాలని ఆయా గ్రామాల ప్రజలు, సర్పంచులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా పంచాయతీలను పర్యవేక్షించే మండల పరిషత్ అధికారి (ఎంపీవో) కూడా సుమారు కొన్నిరోజుల క్రితం అనారోగ్యంతో సెలవులో ఉన్నారు. ఈ విషయాన్ని ఎంపీడీవో పుల్లయ్య దృష్టికి తీసుకెళ్లగా సెలవులో ఉన్న కార్యదర్శుల స్థానాల్లో పక్క గ్రామాల కార్యదర్శులకు అదనపు బాధ్యతలు అప్పగించి పంచాయతీ పనులు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

నూతన కార్యవర్గం

మేడపల్లి : భీమారం మండల కాంగ్రెస్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కొమురయ్య, నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా జంగంపెల్లి విజయ్, ఎస్సీసెల్ అధ్యక్షుడిగా దాసరి గజేశ్, బీసీసెల్ అధ్యక్షుడిగా ముంజ కిషన్, కిసాన్‌సెల్ అధ్యక్షుడిగా మహేశ్‌రెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా సయ్యద్, ఎస్టీసెల్ అధ్యక్షుడిగా భూక్య రాజశేఖర్, అధికార ప్రతినిధిగా హరీశ్, సోషల్ మీ డియా ఇన్‌చార్జిగా అరుణ్‌ను నియమిస్తూ పొన్నం ప్రభాకర్, ఆది శ్రీనివాస్ ఉత్తర్వులు జారీచేశారు.

గోశాలలో పారాయణం

జగిత్యాలరూరల్: మండలంలోని తాటిపల్లి గ్రామ శివారులోని సురభి గోశాలలో ప్రారంభమైన భాగవత సప్తాహ పారాయణం శుక్రవారం ఐదో రోజుకు చేరుకుంది. మహిళలు గోశాలలో ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు అశోక్‌బాబు, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.